తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
21 జులై 2026
సంపుటి 03
సంచిక 280
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com



## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

- ప్లాట్ల కోసం పది వరకు దరఖాస్తుల స్వీకరణ
- రూ.10 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి
- ఇందిరమ్మ ఇళ్ల బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రులు

హైదరాబాద్,జూలై20తరంగాలు క్యూర్ పరిధిలో ప్లాట్ల కోసం ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్దిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు. ఆయా ప్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు ఇవ్వరాదని షరతును విధిస్తామని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. లబ్దిదారుల పేరిట స్థలం రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. స్థలంతో పాటు రూ.5లక్షల సబ్సిడీ అందజేస్తామని పేర్కొన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వాట్సాప్ దరఖాస్తులు,

➢ మిగతా 2వ పేజిలో..

## ఉద్రిక్తంగా చలో పార్లమెంట్ పిలుపు



- సిజెపి కార్యకర్తల రాకతో పార్లమెంట్ వద్ద ఉద్రిక్త
- పోలీస్ బారికేడ్లను దాటుకుని వచ్చిన వేలదిమంది
- ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసుల లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం

న్యూఢిల్లీ,జూలై20తరంగాలు దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నీట్-యూజీ పరీక్షల అక్రమాలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌తో కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన 'చలో పార్లమెంట్' కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సీజేపీ మద్దతు దారులు బారికేడ్లను తోసుకొని పార్లమెంట్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నిం చారు. వారిని అడుకునేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి

➢ మిగతా 2వ పేజిలో..



## 1న మోడీ చేతుల మీదుగా భోగాపురం విమానాశ్రయం ప్రారంభం

- నిర్మాణ పనులు పూర్తి కావడంతో ప్రారంభానికి ఏర్పాట్లు
- ప్రధాని పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు

విజయనగరం,జూలై20తరంగాలు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగస్టు 1వ తేదీన భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభిస్తారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ మేరకు ప్రధాని పర్యటన ఏర్పాట్లను అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడారు. వాహనాల

➢ మిగతా 2వ పేజిలో..

## పామాయిల్ పెంపకం రైతులకు ఎంతో మేలు

- వర్షాభావంలోనూ పంటరకు ఢోకా లేదు
- పామాయిల్ ధరల పెంపునకు కృషి చేస్తున్నాం
- అంజనాపురంలో గోద్రెజ్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- మంత్రి తుమ్మలతో కలసి ప్రారంభించిన భట్టి



ఖమ్మం,జులై 20తరంగాలు పామాయిల్ ధర పెంపునకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా అని పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్

➢ మిగతా 2వ పేజిలో..

## సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి

- దేశం అనేక విజయాలను నమోదు చేస్తోంది
- విక్రమ్ విజయవంతం..యువకుల నైపుణ్యం
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,జూలై20 తరంగాలు పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు. స్టార్టప్ కంపెనీ తయారు చేసిన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిందని వివరించారు. సోమవారం పార్లమెంట్ దగ్గర మీడియాతో ప్రధాని మాట్లాడారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైందని ఉద్ఘాటించారు. భారతదేశ యువత అంతరిక్షంలోకి దూసుకుపోయిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. విక్రమ్-1 విజయం వెనుక యువత పాత్ర కీలకమని తెలిపారు. స్కైరూట్ విజయవంతం అవడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. అదే సమయంలో అంతరిక్ష రంగ స్టార్టప్ స్కైరూట్ 'విక్రమ్-1' ప్రయోగం విజయవంతం అవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. 28 ఏళ్ల సగటు వయసున్న ఆవిష్కర్తలదే ఈ ఘనత అని కొనియాడారు. 'ఏడాది కాలంలో ఎన్నో గొప్ప విషయాలు జరిగాయి. అంతరిక్షంతో సహా వేదిక ఏదైనా.. మనం సాధించిన విజయాలు దేశానికి గర్వకారణం. గత సంవత్సరం వర్షాకాల సమావేశాలకు ముందు ఒక భారతీయ

➢ మిగతా 2వ పేజిలో..

## కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

- డ్రైవర్ కోలా శంకర్ కుటుంబానికి రూ. 90.85 లక్షల ఆర్థిక సాయం
- ఉద్యోగులంతా కలసి సమీకరించిన ధనం చెక్కు రూపంలో అప్పగింత
- కార్మికుల కృషిని అభినందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,జూలై 20 తరంగాలు టీజీఎస్ ఆర్టీసీ కేవలం ఒక రవాణా సంస్థ మాత్రమే కాదని... వేలది మంది ఉద్యోగుల ఉమ్మడి కుటుంబమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన దివంగత డ్రైవర్ కోలా శంకర్ కుటుంబానికి ఆర్టీసీ ఉద్యోగులు 'చేయూత'

➢ మిగతా 2వ పేజిలో..






## ప్రభుత్వాసుపత్రుల్లో రక్షణ లేకుండా పోయింది

- ఇందిరమ్మ పాలనలో బాలింతకు కూడా భరోసా లేదు
- బాన్సువాడ ఘటనపై స్పందించన ప్రభుత్వం
- నిమ్స్‌లో బాలింతను పరామర్శించిన హరీష్ రావు

హైదరాబాద్,జూలై20తరంగాలు ఇందిరమ్మ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

➢ మిగతా 2వ పేజిలో..

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
మంగళవారం, 21 జూలై, 2026


# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు

ఇళ్ల బ్రోచర్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. వారికి స్థలం ఇవ్వడంతో పాటు రూ.5లక్షల సహాయం అందజేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. పదేళ్ల వరకు ఇళ్లు అమ్ముకునే అవకాశం లేదని చెప్పుకొచ్చారు. మొదటి దశలో 16నియోజకవర్గాల్లో ఇస్తున్నామని.. త్వరలోనే మిగిలిన నియోజకవర్గాల్లో కూడా ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఆయా పార్టీలు, రాజకీయాలకు సంబంధం లేకుండా ఇళ్లను కేటాయిస్తామనిపేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి అవుతున్నాయని ఇప్పటికే రెండు విడతల్లో ఏడు లక్షల ఇళ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సొంత స్థలాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు అందజేశామని వెల్లడించారు. ఇంటి స్థలంలేని పేదలకు కూడా వీటిని అందజేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి వివరించారు. లాభం, స్వార్థం లేకుండా పేదలకు ఇళ్లు నిర్మించి అందజేస్తున్నామని పేర్కొన్నారు. అజఖీఇ పరిధిలో ఇళ్లు కట్టించే పథకాన్ని ఈ రోజు ప్రారంభించామని తెలిపారు. ఇందుకోసం పదహారు నియోజకవర్గాల్లో స్థలాలు ఎంపిక చేశామని చెప్పుకొచ్చారు. 528 అడుగుల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్లాట్లను నిర్మిస్తున్నామని వెల్లడించారు. కేసీఆర్ హయాంలో తప్పిదాలతో అప్పుడు కట్టిన ప్లాట్లు ఉపయోగపడకుండా పోయాయని చెప్పారు. నగరానికి దూరంగా 35 కిలోమీటర్ల దూరంలో కట్టడంతో పేదలు అక్కడకు వెళ్లలేదని తెలిపారు.చదరపు గజానికి లక్షల విలువ ఉండే కోర్ ప్రాంతంలో టవర్లు నిర్మించి పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామంటే కొందరు హేళన చేశారని అన్నారు. ఈ పథకం ఫెయిల్ అయితే విమర్శించాలని కొందరు సంతోషపడ్డారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదలకు ఇంటి కల నెరవేర్చాలని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇలా ఇళ్లు కట్టించి ఇవ్వడం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గుడిసెలు లేని తెలంగాణ రాష్ట్రం తమ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఆ లక్ష్యంతోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే కాంగ్రెస్ ప్రభుత్వం ఒఎఉ ఇళ్లను నిర్మించిందని తెలిపారు. నగరంలో చాలాచోట్ల హౌసింగ్ బోర్డు కాలనీలు ఉన్నాయని ప్రస్తావించారు. ఎంత విలువైన భూమి అయినా పేదలకు ఇవ్వాలని తాము నిర్ణయించామని చెప్పుకొచ్చారు. పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరుగుతోందని స్పష్టం చేశారు. ఇళ్ల కేటాయింపుల్లో రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలిపారు. మొదటి విడతలో 16నియోజకవర్గాల్లో 7680 ఎ÷-లాట్లను నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. క్యూర్ పరిధిలోని ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో స్థలం లేని పేదలు కిరాయి ఇళ్లలో ఉంటున్నారని తెలిపారు. అజఖీఇలో పేదలకు తమ ప్రభుత్వమే స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే పథకాన్ని ప్రారంభించామని వెల్లడించారు. గత ప్రభుత్వం హౌసింగ్ విభాగాన్నే రద్దు చేసిందని చెప్పుకొచ్చారు. తాము దాన్ని పునరుద్ధరించామని అన్నారు. బల్కంపేట ఎల్లమ్మ బోనాల ముందు అజఖీఇలో ఈ పథకం ప్రారంభించామని వెల్లడించారు. మళ్లీ వచ్చే బోనాల నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి

పౌరుడు శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఇప్పుడు ఒక భారతీయ స్టార్టప్ స్కైరూట్ అద్భుతమైన ఘనత సాధించిందని మోదీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి పరోక్షంగా చురకలంటించారు. భారత యువత అంతరిక్షంలో ఒక కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఇలాంటి ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు 28 ఏళ్లని నాకు తెలిసింది. ఇక్కడ నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదని పరోక్షంగా రాహుల్‌ను ఉద్దేశించి మోదీ అన్నారు. యువత సాధించిన ఈ విజయం యాదృచ్ఛికం కాదు. మన దేశ యువత సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలే హద్దులేనివని చెప్పే సందేశం ఇదని ప్రధాని ప్రశంసించారు. రాజస్థాన్‌లో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీని దేశానికి అంకితం చేశామని వెల్లడించారు. ఒక సెమి కండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలును ప్రారంభించామని తెలిపారు. యుద్ధంతో చాలా దేశాలకు నష్టం జరుగుతోందని చెప్పారు. చమురు ధరలు అమాంతం పెరుగుతున్నాయని తెలిపారు. 7.7శాతం గ్రోత్‌రేట్ భారత్ నమోదు చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్రమోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'వర్షాకాలం, వర్షాకాల సమావేశాలు.. ఈ రెండు చురుగ్గా ఉంటే ఫలితాలు గొప్పగా ఉంటాయి. అప్పుడే దేశ సంక్షేమంగా ఉంటుంది. అందుకే ఈ రెండూ మెరుగ్గా ఉండాలని కోరుకుంటున్నాను' అని మోదీ తెలిపారు. గందరగోళ పరిస్థితులకు తావులేకుండా పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చలు జరగాలని ఆకాంక్షించారు.

# పామాయిల్ పెంపకం రైతులకు ఎంతో మేలు

పామ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉందని.. వివిధ కారణాలతో సీఎం రాలేకపోయారని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి తన శుభాకాంక్షలు తెలిపారని అన్నారు. అంజనాపురంలో ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించిన గోద్రెజ్ సంస్థకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి విశేషంగా కృషిచేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి అభినందనలు చెప్పారు. ఖమ్మం జిల్లా రైతన్నలు అన్ని రకాల పంటలు సాగు చేస్తారని వెల్లడించారు. తాను ఎన్నో రకాల పంటలు సాగు చేశానని ఏ పంటకు రాని దిగుబడి ఆయిల్ పామ్‌కు వచ్చిందని మంత్రి తుమ్మల స్వయంగా తనతో చెప్పారని అన్నారు. చివరకు ప్రకృతి విపత్తులను కూడా ఈ పంట తట్టుకొని నిలబడుతుందని చెప్పుకొచ్చారు. పామాయిల్ సాగు చేసిన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వెల్లడించారు. దేశంలో 25 లక్షల మిలియన్ టన్నుల పామాయిల్ అవసరం ఉందని తెలిపారు. దేశంలో కేవలం 12 లక్షల మిలియన్ టన్నుల పామాయిల్ మాత్రమే ఉత్పత్తి అవుతుందని చెప్పుకొచ్చారు. 1992లో ప్రారంభించిన పామాయిల్ సాగు ఇప్పటికీ దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలిపే స్థాయికి వచ్చిందని భట్టి విక్రమార్క వివరించారు. గతంలో పామాయిల్ టన్ను గెల ధర రూ.12000లు ఉంటే.. నేడు టన్ను ధర రూ.23 వేలకు పెరిగిందని వెల్లడించారు. అంజనాపురంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం.. ఖమ్మం జిల్లా అన్నదాతలకు ఓ వరమని ఉద్ఘాటించారు. వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వేదిక కాబోతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో అనేక రకాల పరిశ్రమలు ఇక్కడికి రాబోతున్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. జిల్లాలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించడం సంతోషంగా ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కాంప్లెక్స్‌లో అత్యాధునిక సీడ్ గార్డెన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గోద్రెజ్ కంపెనీకి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండేలా కంపెనీ సేవలందించాలని ఆకాంక్షించారు. ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు కృషి జరుగుతోందని చెప్పారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో రక్షణ లేకుండా పోయింది

విమర్శించారు. బాన్సువాడ మాతా శిశు ఆస్పత్రిలో చికిత్స వికటించి, నిమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాలింతలను హరీశ్‌రావు పరామర్శించారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటన జరిగిన పది రోజులవుతున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని మండిపడ్డారు. ఇంత జరిగినా ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదుగురు బాలింతలు నిమ్స్‌లో చికిత్స పొందుతున్నార హరీశ్‌రావు తెలిపారు. వీరిలో ముగ్గురు డయాలసిస్‌పై ఉన్నారని పేర్కొన్నారు. తెల్లరక్తకణాలు తగ్గాయి.. కిడ్నీ, లంగ్స్ ఇన్‌ఫెక్షన్లతో బాధపడుతున్నారని చెప్పారు. బాలింతల నుంచి పసిగుడ్డులకు ఇన్‌ఫెక్షన్ సోకిందని తెలిపారు. బాలింతల నుంచి పాలు తాగడం వల్ల నీలోఫర్‌లో పసిగుడ్డులు చికిత్స పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలింతలు పూర్తిగా కోలుకోకుండా పసిగుడ్డులను ఎవరు చూసుకుంటారని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆరుగురికి 10వ తేదీన ఇన్‌ఫెక్షన్ వచ్చిందని, నలుగురికి 11వ తేదీన సిజేరియన్ చేశారని హరీశ్‌రావు తెలిపారు. థియేటర్ మెయింటెనెన్స్ సరిగ్గా లేక ఇన్‌ఫెక్షన్ సోకిందని బాధితులు అంటున్నారని అన్నారు. వైద్యుల నిర్లక్ష్యం కూడా కారణమని అంటున్నారని అన్నారు. కాలం చెల్లిన మందులు వాడినందుకే ఈ పరిస్థితి వచ్చింటున్నారని తెలిపారు. ఇంత జరిగినా ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. ఘటన జరిగిన పది రోజులవుతున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని మండిపడ్డారు. వైద్యారోగ్య అధికారులు కనీసం పరామర్శించిన పాపాన పోలేదని విమర్శించారు. ఘటన నుంచి గురించి పూర్తిస్థాయి విచారణకు ఆదేశించలేదని అన్నారు. బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒక పేషెంట్ నగలు అమ్మి, అప్పు తెచ్చి వైద్య చికిత్సలు చేయించామని కుటుంబీకులు చెప్పారని హరీశ్‌రావు తెలిపారు. ఇంత జరిగినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని విమర్శించారు. ఇందిరమ్మ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కేసీఆర్ హయాంలో గర్భిణులకు న్యూట్రీషన్ కిట్, బాలింతలకు కేసీఆర్ కిట్‌లు ఇచ్చామని తెలిపారు. మహిళల ఆరోగ్యం కోసం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. అమ్మ ఒడి వాహనాల్లో బాలింతలను సురక్షితంగా ఇళ్లకు చేర్చామని చెప్పారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీలు గణనీయంగా తగ్గాయని అన్నారు.

# ఉద్రిక్తంగా చలో పార్లమెంట్ పిలుపు

ఆందోళనకారులను చెదరగొట్టారు. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలు, మద్దతుదారులు జంతర్ మంతర్ వద్దకు భారీగా చేరుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది విద్యార్థులు కూడా హాజరయ్యారు. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా దళాలు పెద్దఎత్తున మోహరించాయి. దీంతో ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. రైసినా రోడ్డు మార్గంలో ఈ ఘటన జరిగింది. పార్లమెంట్‌కు సుమారు 200 మీటర్ల దూరంలో ఆందోళనకారుల్ని పోలీసులు అడ్డుకున్నారు. జంతర్ మంతర్ నుంచి సీజేపీ.. పార్లమెంట్ మార్చ్ చేపట్టిన విషయం తెలిసిందే. ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా వద్ద ఆందోళనకారులపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. సీజేపీ కార్యకర్తలను చెదరగొట్టే ఉద్దేశంతో టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. సన్‌సద్ మార్గ్ రోడ్డులో వస్తున్న ఆందోళనకారుల్ని కూడా పోలీసులు అడ్డుకున్నారు. సన్‌సద్ మార్గ్ పోలీసు స్టేషన్ వద్ద బారికేడ్లు పెట్టి నిరసనకారుల్ని ముందుకు కదలకుండా చేశారు. అయినా తోసుకుని రావడంతో భద్రతా బలగాలు లాఠీఛార్జ్ చేశాయి. ఆ ఘర్షణలో కొందరు ఆందోళనకారులు గాయపడ్డారు. సైట్ వద్దే వారికి ప్రథమ చికిత్స అందించారు. వికాస్ మార్గ్‌లోని ఐటీవో వద్ద కూడా నిరసనకారులను బ్లాక్ చేశారు. ఐటీవో, సెంట్రల్ ఢిల్లీ రూట్లో ఇది కీలకమైన ప్రదేశం. పార్లమెంట్, జంతర్ మంతర్ ఈ మార్గంలోనే ఉన్నాయి. పార్లమెంట్ స్ట్రీట్ వద్ద వేల సంఖ్యలో సీజేపీ కార్యకర్తలు చేరుకున్నారు. వారిపై లాఠీఛార్జ్ జరిగినట్లు తెలుస్తోంది. బారికేడ్లను తొలగించేందుకు నిరసనకారులు ప్రయత్నించారు. పోలీసులకు, సీజేపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. సుమారు 15 మంది ఆందోళనకారు లను అదుపులోకి తీసుకున్నారు. ర్యాలీ ప్రారంభమైన వెంటనే నిరసనకారులను భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. ఈ సందర్భంగా భద్రతా సిబ్బంది, సీజేపీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో వారిని చెదరగొట్టేందుకు భద్రతా దళాలు లాఠీఛార్జ్ చేశాయి. పలువురిని అరెస్టు చేశారు. మరోవైపు, ఇప్పటికే పార్లమెంట్‌కు వెళ్లే అన్ని మార్గాలను అధికారులు మూసివేశారు. జంతర్ మంతర్‌తో పాటు పటేల్ చౌక్, పార్లమెంట్ స్ట్రీట్, రైల్ భవన్ ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఐదు మెట్రో స్టేషన్లను కూడా మూసివేశారు. అలాగే సెంట్రల్ ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో మొబైల్ ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున తలపెట్టిన ఈ మార్చ్‌కు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఎక్కడికక్కడ విద్యార్థులను అడ్డుకొనేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినప్పటికీ.. భారీ సంఖ్యలో నిరసనకారులు బారికేడ్లను దాటుకొని పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. దాంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. భాష్పవాయువు గోళాలను ప్రయోగించారు. కొందరిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పలువురు పోలీసులకు గాయాలైనట్లు సమాచారం.

## ఎస్‌బిఐ పర్యవేక్షణలో విరాళాల లెక్కింపు

### ఆయోధ్య విరాళాల లెక్కింపుపై కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,జులై 20 అయోధ్య రామమందిరానికి భక్తుల నుంచి అందుతున్న విరాళాల లెక్కింపు ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఆలయ విరాళాల లెక్కింపు బాధ్యతలను దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పర్యవేక్షించనుంది. భక్తుల రద్దీ విపరీతంగా పెరగడం, అందుకు అనుగుణంగా కానుకల రూపంలో వస్తున్న నగదు, బంగారు, వెండి కానుకలను ఎప్పటికప్పుడు లెక్కించడం ట్రస్ట్ సిబ్బందికి పెద్ద సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే ఈ కీలక మార్పులు చేపట్టారు.విరాళాల లెక్కింపు మొత్తం నిపుణులైన ఎస్‌బీఐ బ్యాంక్ సిబ్బంది సమక్షంలో, పూర్తి భద్రత నడుమ జరుగుతుంది. పెరిగిపోతున్న కానుకల నిల్వలను దృష్టిలో ఉంచుకుని, రోజుకు 12 గంటల పాటు లెక్కింపు ప్రక్రియను కొనసాగించనున్నారు. ఈ 12 గంటల లెక్కింపు నిరంతరాయంగా సాగేందుకు వీలుగా సిబ్బందిని రెండు షిఫ్టులుగా విభజించారు. బాలరాముడి దర్శనం కోసం దేశ విదేశాల నుంచి ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు అయోధ్యకు పోటెత్తుతున్నారు. హుండీలు అతి తక్కువ సమయంలోనే నిండిపోతుండ టంతో, సాంప్రదాయ పద్ధతిలో లెక్కింపు ఆలస్యమవుతోంది.

# కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

కార్యక్రమం ద్వారా స్వచ్ఛందంగా సేకరించిన రూ. 90,85,500 తొంభై లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల రూపాయల భారీ ఆర్థిక సహాయ చెక్కును సోమవారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో శంకర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండీ వై.నాగిరెడ్డి ల చేతుల మీదుగా దివంగత డ్రైవర్ సతీమణి హేమలత, కుమారుడు హేమంత్, కుమార్తె షాలినిలకు ఈ చెక్కును అందజేసి సంస్థ తరపున పూర్తి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కార్మికుల కోసం ప్రాణత్యాగం చేసిన దివంగత కోల శంకర్ కుటుంబానికి ఆర్టీసీ ఉద్యోగులందరూ అండగా నిలవడం వారి మానవత్వానికి నిదర్శనమన్నారు. శంకర్ ఆసుపత్రిలో ఉన్న సమయంలో అర్ధరాత్రి వేళ స్వయంగా వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. కుటుంబానికి ప్రజా ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, అందులో భాగంగానే దివంగత శంకర్ కుమారుడు హేమంత్‌కు ఆర్టీసీలో ఉద్యోగం కల్పిస్తున్నామని, అలాగే ఆ కుటుంబానికి ఇల్లు కూడా మంజూరు చేశామని ప్రకటించారు. గత ప్రభుత్వాల కాలంలో ఆర్టీసీ కార్మిక సంఘాలను ఎత్తివేసి, నిరంకుశంగా వ్యవహరించారని మంత్రి విమర్శించారు. అయితే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్టీసీలోని ప్రతి సమస్యను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించే మహాలక్ష్మి పథకం ప్రారంభమైనప్పటి నుండి ప్రభుత్వం నెలకు రూ. 300 కోట్లు ఆర్టీసీకి విడుదల చేస్తోందని, ఈ పథకం వల్ల పనిభారం పెరిగినప్పటికీ సిబ్బంది ఎంతో కష్టపడి విజయవంతం చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా రాఖీ పౌర్ణమి వంటి పండుగ రోజుల్లోనూ మహిళా ప్రయాణికుల కోసం కార్మికులు తమ సోదరులకు రాఖీ కట్టి మరీ విధులు నిర్వహించడం వారి నిబద్ధతకు అద్దం పడుతోందన్నారు. కార్మికుల సంక్షేమంతో పాటు వారి కుటుంబాల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రూ. 6 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న ఆర్టీసీ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ సిబ్బందితో సహా ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని మంత్రి స్పష్టం చేశారు. రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కూడా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల సౌలభ్యం, కార్మికుల సంక్షేమం అనే మూడు ప్రధాన అంశాల ఆధారంగా సంస్థను ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్మిక సంఘాల ఎన్నికల అనంతరం నలుగురు మంత్రులు, అధికారుల కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు ఆర్టీసీ విలీన ప్రక్రియను కూడా ప్రారంభిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే క్యూర్ ఏరియా పరిధిలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మిస్తామని, గ్రామాల నుండి రాజధాని వరకు కొత్త రూట్లలో బస్సులు నడుపుతూ, మెట్రో మరియు ఎంఎంటిసి సర్వీసులతో ఆర్టీసీని అనుసంధానం చేసి రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు. ఆర్టీసీ పేదవాడి గుండె చప్పుడు అని, కాబట్టి యాజమాన్యం తీసుకుంటున్న సంక్షేమ, అభివృద్ధి చర్యల్లో ఉద్యోగులంతా మరింత బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ తోటి ఉద్యోగి కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు సంస్థలోని సిబ్బంది అంతా ఏకతాటిపైకి వచ్చి రూ. 90.85 లక్షల భారీ ఆర్థిక సహాయాన్ని అందించడం ఆర్టీసీ ఉద్యోగులలో ఉన్న అంతర్గత బంధానికి, పరస్పర సహకారానికి ఒక గొప్ప నిదర్శనమన్నారు. సాయం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్క ఉద్యోగికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఒక ఉద్యోగి కష్టంలో ఉంటే మొత్తం సంస్థ అండగా నిలవాలనే గొప్ప సంస్కృతి టీజీఎస్ ఆర్టీసీ సొంతమని, ఈ కార్యక్రమం ఆ విలువలను మరోసారి చాటిచెప్పిందన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం యాజమాన్యం కట్టుబడి ఉందని, సిబ్బందికి అవసరమైన భద్రత, శిక్షణ, పని పరిస్థితుల మెరుగుదల కోసం నిరంతర చర్యలు తీసుకుంటున్నామని ఎండీ స్పష్టం చేశారు. ప్రయాణికుల భద్రతే తమ తొలి ప్రాధాన్యమని, ప్రతి డ్రైవర్, కండక్టర్ అత్యంత బాధ్యతతో విధులు నిర్వహిస్తూ ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారని, వారి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. సంస్థ ఆర్థిక బలోపేతంతో పాటు ఉద్యోగుల సంక్షేమం కూడా సమానంగా ముఖ్యమని యాజమాన్యం విశ్వసిస్తోందని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తాము అందుబాటులో ఉంటామన్నారు. ప్రయాణికులకు నాణ్యమైన, సురక్షితమైన, సమయపాలనతో కూడిన సేవలు అందించేందుకు డిజిటల్ సేవలు, ఆన్‌లైన్ టికెటింగ్, బస్సుల ఆధునీకరణ వంటి ఆధునిక సాంకేతికతను విస్తృతంగా వినియోగిస్తున్నట్లు తెలిపారు.

## 1న మోడీ చేతుల మీదుగా భోగాపురం విమానాశ్రయం ప్రారంభం

పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు హోం మంత్రి కీలక సూచనలు చేశారు. ఉత్తరాంధ్ర సంస్కృతి ప్రతిబింబించేలా జానపద కళారూపాలతో స్వాగత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రధాని పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు హోం మంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు. గత పదేళ్ల వరకు ఒక సాధారణ గ్రామంగా ఉన్న భోగాపురం ఇప్పుడు రూపురేఖలు మారాయి. విమానాశ్రయం ఏర్పాటుతో నేడు ఉత్తరాంధ్ర ప్రగతికి మణిహారం కాబోతోంది. రాష్ట్ర విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన తెదేపా ఈ ప్రాంతంలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి ప్రతిపాదించింది. అప్పట్లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతిరాజు చొరవ, ఎన్డీయే ప్రభుత్వం అనుమతితో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత అప్పటి వైకాపా ప్రభుత్వం భూసేకరణ చేపట్టింది. 2023 మే 23న ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి విమానాశ్రయం నిర్మాణానికి రెండోసారి శంకుస్థాపన చేశారు. సరిగ్గా ఏడాదికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం.. కేంద్రంలో పౌరవిమానయాన శాఖ మంత్రిగా కింజరాపు రామ్మోహన్‌నాయుడు బాధ్యతలు చేపట్టడంతో ప్రాజెక్టు నిర్మాణం వేగంగా సాగింది. సుమారు రెండున్నరేళ్లలో విమానాశ్రయం నిర్మాణం పూర్తయ్యింది. ఆగస్టు ఒకటిన ప్రధాని నరేంద్ర మోదీ చేతులమీదుగా ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. ఉత్తరాంధ్ర వాసుల సహా రాష్ట్రంలోని నిరుద్యోగుల ఉపాధికి ఈ ప్రాజెక్టు ఊతమివ్వనుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా మూడు లక్షల మందికి ఉపాధి కల్పిస్తుందని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు వివిధ సందర్భాల్లో పేర్కొన్నారు. పర్యాటక రంగంలోనూ వేలాది ఉద్యోగావకాశాలు అందుబాటులోకి రానున్నాయి. పారిశ్రామిక, రవాణా రంగాలు భావితరాలకు బంగారు భవిత అందించనున్నాయి. 136 ఎకరాల్లో జీఎంఆర్- మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యు సిటీ విమానాశ్రయానికి అనుబంధంగా ఏర్పాటు కానుంది. ఈ ప్రాజెక్టును ఏడాదిలోపు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇక్కడ పైలట్లు, రక్షణ రంగ నిపుణులను తీర్చిదిద్దేందుకు అడుగులు పడుతున్నాయి. విమానాశ్రయం సహా ఇతర భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులతో ప్రధానమైన అభివృద్ధి కేంద్రంగా మారనుంది. త్వరలో వ్యవసాయ, ఉద్యాన పంటల ఉత్పత్తులు, సముద్ర సంపద, ఔషధాల తయారీ ముడిసరకుల ఎగుమతులు.. ఇక్కడకు అవసరమైన సరకుల దిగుమతులతో రాష్ట్ర ప్రధాన పారిశ్రామిక, రవాణా కేంద్రంగా అవతరించనుంది.

# ప్రత్యామ్నాయ పంటలతో రైతులకు అధిక లాభాలు

• -నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్



**వర్ధన్నపేట ప్రతినిధి, జులై 20,తరంగాలు** : ప్రత్యామ్నాయ పంటలతో రైతులకు అధిక లాభాలు అర్జించవచ్చు అని నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ఎల్ నీనో ప్రభావం ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామంలో పలు వీధులలో రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రత్యామ్నాయ పంటలు వివరాలను తెలియజేసి వాటి లాభాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మాట్లాడుతూ తక్కువ నీటితో సాగు అయ్యే పంటలను పండించడం ద్వారా రైతులకు లాభదాయకంగా ఉంటుందని జొన్నలు, సజ్జలు, రాగులు, పెసర్లు, కందుల లాంటి చిరుధాన్యాల ఎంతో లాభాన్ని చేకూరుస్తాయని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో వరి సాగు చేసే నీరు లేనందున ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ హుస్సేన్, అగ్రికల్చర్ ఏఈఓ శిరీష, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ప్రతి ఫిర్యాదును వేగవంతంగా పరిష్కరించాలి

• హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ ప్రతినిధి, జులై 20, తరంగాలు :**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అక్కడ ఉన్న జిల్లా అధికారులతో పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, తహసీల్దార్లతో ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు 268 ఫిర్యాదులను సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ పోర్టల్ లో పరిశీలించాలని, పరిష్కార చర్యలు సంబంధిత శాఖల అధికారులు చేపట్టాలన్నారు . ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లో ఉండకుండా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, జెడ్పి సీఈవో శేషాద్రి, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ల

# దేవాలయాల్లో దొంగతనానికి పాల్పడిన దొంగల ముఠా అరెస్ట్

**ఏ సీ పి వసుంధర యాదవ్**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : వి ఎం బంజర (పెనుబల్లి) గత కొంతకాలంగా ఖమ్మం జిల్లా,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు దేవాలయాలలో పలు దొంగతనాలు చేసినటువంటి ముగ్గురు నిందితులు పెనుబల్లి పోలీసులు అరెస్టు చేశారు. 1).షేక్ జానీ అలియాస్ జానీ షరీఫ్, 2).పేరాల నరసింహారావు అలియాస్ బాబీ, 3). అర్వ ఉదయ్ కుమార్ అను ముద్దాయిలు సి ఆర్ . నం. 123/2026 యు/ఎస్ 331(4), 305 బి ఎస్ ఎస్, కేసు లో పైన తెలిపిన ముద్దాయి లను 19 ఆదివారం సాయంత్రం సమయంలో ఒక కారు, ఒక మోటార్ సైకిల్ పై దొంగిలించిన వెండి బంగారపు వస్తువులను అమ్ముకోవటానికి తిరువూరు వెళ్తుండగా సీతారామపురం గ్రీన్ ఫీల్డ్ హైవే సమీపంలో పట్టుకుని పంచుల సమక్షంలో విచారించి వారి వద్ద నుండి క్రైమ్ ప్రాపర్టీని రికవరీ చేయడం జరిగినది.ముగ్గురు ముద్దాయిలు కూడా పాత నేరస్తులే షేక్ జానీ, అర్వ ఉదయ్ కుమార్ పై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ లో డెకాయిటీ కేసు ఉన్నది, అంతే కాకుండా షేక్ జానీ పై కొత్తగూడెం టూ టౌన్, పాల్వంచ, ఇల్లందు పోలీస్ స్టేషన్ లో ఇళ్ల యందు దొంగతనం కేసులు ఉన్నాయి, పేరాల నరసింహారావు అలియాస్ బాబీ పై హైదరాబాదులోని ఎల్బీనగర్ ఐదు దొంగతనం కేసులు ములకలపల్లి, నేలకొండపల్లి, గోకవరం పోలీస్ స్టేషన్ లలో దేవాలయాలలో దొంగతనం కేసులు నమోదైనాయి, అర్వ ఉదయ్ కుమార్ పై లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ లో డెకాయిటీ కేసు ఉన్నది,

షేక్ జానీ అలియాస్ జానీ షరీఫ్ మరియు పేరాల నరసింహారావు అలియాస్ బాబీ కలిసి

1).27.06.2026 న రాత్రి కొత్తగూడెం హనుమాన్ బస్తి లో హనుమాన్ టెంపుల్ లో
(బంగారపు బొట్టును)

2). 28.06.2026 న రాత్రి పెనుబల్లి మండలం ఉప్పల్ చెలక గ్రామయంలో అక్కమ్మ గుడి రామాలయంలో హుండీ ( మూడు బంగారపు సూత్రాలను )

3). 30.06.2026 న రాత్రి తల్లాడ మండలం అంజనాపురం గ్రామం లో హనుమాన్ టెంపుల్ లో
(వెండి కిరీటం-1, వెండి నేత్రం-1, వెండి తమలపాకుల హారం -1)

4).30.06.2026 న రాత్రి కల్లూరు మండలం గనియా తండా గ్రామంలో హనుమాన్ టెంపుల్ లో (రెండు వెండి నేత్రాలు )

షేక్ జానీ అలియాస్ జానీ షరీఫ్ పేరాల నరసింహారావు అలియాస్ బాబీ అర్వ ఉదయ్ కుమార్ కలిసి

5). 2026 జూలై 6 న రాత్రి వేంసూర్ మండలం లింగపాలెం గ్రామంలోహరి హరి క్షేత్ర దేవాలయంలో
(బంగారు సూత్రాలు-2, వెండి తమలపాకుల గొలుసు-1, వెండి యజ్ఞోపవీతము-1, వెండి నేత్రాలు-4 వెండి ఉత్తర జంజాలు-2)

7) 07.07.2026 న అర్ధరాత్రి సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గోకవరం గ్రామంలో గంగాలమ్మ గుడిలో ( బంగారపు నేత్రాలు చిన్నవి -2 పెద్ద నేత్రాలు-2, బంగారపు సూత్రాలు -2 వెండి త్రాడు-1, వెండి ముక్కుపుడక-1 వెండి హారము-1)

7) 2026 జూలై 10 న అర్ధరాత్రి సమయంలో పెనుబల్లి మండలం బయన్న గూడెం లో (వెండి కిరీటం-1) ఇట్టి వాటిని దొంగతనం చేసినారు,

ముద్దాయిల వద్ద నుండి మొత్తం 24 గ్రాముల బంగారం 1.536 గ్రాముల వెండి వస్తువులను అలానే నేరాలు చేయడాని ఉపయోగించిన ఒక మోటర్ సైకిల్ ఒక కార్ ను నేరం చేయడానికి ఉపయోగించిన ఇనుప రాడ్, సుత్తి , కటింగ్ ప్లేయర్, స్క్రూ డ్రైవర్ లను స్వాదినం చేసుకోవటం జరిగినది .ఇటువంటి దొంగతనాలు మరల జరగకుండా తగిన భద్రత సీసీ కెమెరా లను ఏర్పాటు చేయవలసిందిగా మండలం దేవాలయ ఆలయ కమిటీ వారిని కొరారు.

# లక్ష్మీ పార్థివ దేహానికి నివాళు లర్పించిన వన్నాల వెంకట రమణ





**వరంగల్ ప్రతినిధి, జులై 20,తరంగాలు** : లక్ష్మీ పార్థివ దేహానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకట రమణ నివాళులర్పించారు.కాశీబుగ్గ మండలం,19 డివిజన్ లో జన్ సంఘ్ సీనియర్ నాయకులు కీ: శే: లకుం వెంకట రాజాం సతీమణి లకుం లక్ష్మీ సోమవారం ఉదయం మృతి చెందింది.విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకట రమణ వారి స్వగృహానికి వెళ్లి లక్ష్మీ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భకం హరిశంకర్, సీనియర్ రాష్ట్ర నాయకులు సముద్రాల పరమేశ్వర్, బిజెపి నాయకులు కోమకుల నాగరాజు,మామిడాల సతీష్ , గుర్రం సత్యనారాయణ, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పెళ్లయిన మూడు నెలలకే యువకుడి ఆత్మహత్య

• భార్య వేధింపులు తట్టుకోలేక బలవన్మరణం

ఖమ్మం,జూలై20 ఖమ్మం జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మగతనం లేదని నిత్యం భార్య వేధింపులు తట్టుకోలేక ఓ భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెళ్లయిన మూడు నెలలకే యువకుడు బలవన్మరణానికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. రఘునాథపాలెం మండలం రాంక్యాతండాకు చెందిన సదర్‌లాల్ (27) తండ్రితో కలిసి మేకల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ ఏడాది మే నెలలో హర్యాతండాకు చెందిన ఓ యువతిని వివాహం చేసుకున్నాడు. అయితే పెళ్లయిన మూడో రోజు నుంచే నీకు మగతనం లేదంటూ భార్య అవమానించడం, మానసికంగా వేధించడం మొదలుపెట్టింది.ఇటీవల సీత్లా పండుగ సందర్భంగా అత్తారింటికి వెళ్తే.. అక్కడ తన కుటుంబసభ్యులతో కలిసి మరోసారి సదర్‌లాల్‌ను భార్య అవమానించింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువకుడు ఇంటికొచ్చి బాధపడ్డాడు. తర్వాత అక్క దగ్గరకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి.. బయటకు వెళ్లి చనిపోతున్నానని బావకు ఫోన్ చేసి చెప్పాడు. అలాగే అతని లొకేషన్‌ను షేర్ చేశాడు. కంగారుపడిన కుటుంబసభ్యులు వెంటనే వి.వెంకటాయపాలెం కాల్వ దగ్గరకు వెళ్లి చూడగా.. అక్కడ సదర్‌లాల్ బైక్, ఫోన్, కలుపుమందు డబ్బా కనిపించాయి. దీంతో వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కాల్వలో నుంచి మృతదేహాన్ని వెలికితీశారు. అయితే పెళ్లికి ముందే సదరు యువతి మరో వ్యక్తితో ప్రేమలో ఉందని.. పెళ్లయ్యాక కూడా అతనితో సంబంధం కొనసాగిం చేందుకే సదర్‌లాల్‌కు మగతనం లేదని ఆరోపణలు చేసిందని కుటుంబసభ్యులు ఆరోపించారు. యువతి ఆరోపణలతో పంచాయతీ పెడితే.. మెడికల్ టెస్ట్‌లు చేయించామని వారు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా రోటరీ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

• రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ 38వ అధ్యక్షుడిగా సోమ వేణుగోపాల్
• నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన రోటరీ క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు,పలువురు ప్రముఖులు







**వరంగల్ ప్రతినిధి, జులై 20,తరంగాలు** :వరంగల్ హంటర్ రోడ్‌లోని పీఆర్ఆర్ వేడుకల మందిరంలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ 38వ అధ్యక్షుడిగా సోమ వేణుగోపాల్, కార్యదర్శిగా నాయిని అనిల్ కుమార్, కోశాధికారిగా జూలూరి కృష్ణమూర్తి ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ సంవత్సర కాలానికి నా వంతుగా పూర్తి సహకారం అందిస్తానని అన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో భాగంగా దాత నాయిని ఫౌండేషన్ చైర్మన్ నాయిని అనిల్ కుమార్ ఐదు కుట్టు మిషన్లు అందజేశారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలకు ఐదు సీలింగ్ ఫ్యాన్లు,ములుగు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రెండు బీరువాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాబోయే రోటరీ గవర్నర్ ఎం.హరిహర ప్రసాద్, డా.సీ.శరత్ బాబు హాజరై మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా సేవా కార్యక్రమాల్లో రోటరీ సంస్థ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. రోటరీ సభ్యులు తమ సంపాదనలో కొంత భాగాన్ని సమాజ సేవకు వెచ్చిస్తూ పేదలకు కుట్టు మిషన్లు, ప్రభుత్వ పాఠశాలలకు సైకిళ్లు, వాటర్ ప్లాంట్లు, అనాథాశ్రమాలకు మంచాలు, నిత్యావసర వస్తువులు అందిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలన కోసం నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమంలో రోటరీ కీలక పాత్ర పోషిస్తూ విశేష సేవలు అందిస్తోందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు ఏజీ పోరండ్ల రత్నాకర్ రావు, మాదూరి గణేష్, భేతి అశోక్ బాబు, తోట సంపత్, శ్రీకర్, వినయ్ ప్రసాద్, కోరే చంద్రమౌళి, పొన్న హరినాథ్, బండారు కుమారస్వామి, మొగిలి చంద్రతో పాటు హనుమకొండ, వరంగల్, నర్సంపేట, మహబూబాబాద్ రోటరీ క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
మంగళవారం, 21 జూలై, 2026


# మహిళల ఆర్థిక స్వావలంబనకు నైపుణ్య శిక్షణలు ఎంతో దోహదం







- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్
- కేటీఆర్ జన్మదినం కానుకగా " గిఫ్ట్ ఏ స్మైల్ " కార్యక్రమంలో భాగంగా 500 మంది మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ
- రానున్న రోజుల్లో ఉచిత నైపుణ్య శిక్షణ తరగతులు విస్తృతంగా నిర్వహిస్తాం
- టీ ఎం ఎస్ ఎన్జీవో ఫౌండర్ దొనికెన పద్మ

**హైదరాబాద్, జులై 20,తరంగాలు** : మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే ఉపాధి ఆధారిత నైపుణ్య శిక్షణలు ఎంతో కీలకమని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మాజీ కాకుండా ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలకు బాటలు వేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా మహిళల సాధికారత కోసం ఇలాంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆమె సూచించారు.శిక్షణ పొందిన ప్రతి మహిళ తన ప్రతిభను నిరూపించుకుని కుటుంబానికి అండగా నిలవాలని, సమాజంలో ఆదర్శంగా ఎదగాలని సత్యవతి రాథోడ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం అధ్యక్షురాలు దొనికేన పద్మ మాట్లాడుతూ పటాన్ చెరువు నియోజకవర్గం ఇస్నాపూర్ క్రాస్ రోడ్ వద్ద గల సేయింట్ మేరీ గ్రామర్ హైస్కూల్ లో 45 రోజులు మహిళలకు కుట్టు మిషన్, కంప్యూటర్, రానున్న రోజుల్లో ఉచిత నైపుణ్య శిక్షణ తరగతులు విస్తృతంగా నిర్వహిస్తాం

టీఎంఎస్ ఎన్జీవో ఫౌండర్ దొనికెన పద్మ

మహిళలు ప్రతి రంగంలో ఆర్థికంగా స్వావలంబన సాధించి, సమాజంలో ఆదర్శంగా ఎదగాలని ఎన్జీవో ఫౌండర్ దొనికెన పద్మ అన్నారు. మహిళల సాధికారతకు నైపుణ్యాభివృద్ధి అత్యంత కీలకమని పేర్కొంటూ, ఉపాధి అవకాశాలను కల్పించే శిక్షణ కార్యక్రమాలు వారి జీవితాల్లో సానుకూల మార్పును తీసుకువస్తాయని తెలిపారు.రానున్న రోజుల్లో మరింత మంది మహిళలకు ప్రయోజనం చేకూరేలా ఉచిత నైపుణ్య శిక్షణ తరగతులను







మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.ఆదివారం తెలంగాణ భవన్లో కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ మహిళా సంఘం ఫౌండర్ (ఎన్ జీ ఓ) అధ్యక్షురాలు దొనికెన పద్మ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు శ్రీ శిశు సంక్షేమ శాఖ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యఅతిథిగా హాజరై వివిధ రంగాలలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం మహిళల సాధికారత కోసం విస్తృతంగా కృషి చేస్తున్న మహిళా సంఘం ఫౌండర్ (ఎన్ జీ ఓ) అధ్యక్షురాలు దొనికెన పద్మ ను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ఆధునిక కాలానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే కుటుంబ ఆర్థికాభివృద్ధితో పాటు సమాజాభివృద్ధికి కూడా మహిళలు కీలకంగా నిలుస్తారని ఆమె పేర్కొన్నారు.

మహిళలకు అందిస్తున్న ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే బ్యూటీషలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విలియమ్ జేమ్స్ ను ఘనంగా సన్మానం చేశారు.గాడిలా శ్రీకాంత్ గౌడ్,తుల ఉమా,మున్సిపాలిటీ ఛైర్మెన్, టిఆర్ఎస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారుప్రతి మహిళ సమాజంలో ఆర్థికంగా, ఆదర్శంగా ఎదగాలి విస్తృత స్థాయిలో నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. శిక్షణతో పాటు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి, మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని చెప్పారు.స్వయం ఉపాధి ద్వారా మహిళలు కుటుంబ అభివృద్ధితో పాటు సమాజ పురోగతిలోనూ కీలక పాత్ర పోషించాలని దొనికెన పద్మ పిలుపునిచ్చారు.




# మా పంచాయితీ కార్యదర్శి గా కల్తీ రాజును నియమించండి

- బాలాజీ నగర్ పంచాయతీగా విధులు నిర్వహించి వెళ్లిన కార్యదర్శిని మరల పంపాలని కోరుతూ వినతి పత్రం అందజేసిన తుడుం దెబ్బనేతలు



**ఇల్లందు ప్రతినిధి జూలై, 20 ( తరంగాలు)** : ఇల్లందు మండలం బాలజీనగర్ పంచాయితీకి గతంలో కార్యదర్శిగా విధులు నిర్వహించి వెళ్లిన కల్తీ రాజు ని, మరల అదే పంచాయితీకి పంపించాలని కోరుతూ ఆదివాసి తుడుందెబ్బ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ సూపర్డెంట్ పి. ప్రవీణ్ కుమార్ కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా తుడుం దెబ్బ నేతలు మాట్లాడుతూ, పంచాయితీలో ఏ సమస్య ఉన్న ఆ సమస్యను పరిష్కరించే దిశగా వ్యవహరిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేవారని, తన విధుల పట్ల ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ప్రజలు ఎంత విసిగించిన కోపగించుకోకుండా నిదానంగా అర్థమయ్యేలా తెలిపే వారని అన్నారు. పెన్షన్ లు, రేషన్ కార్డ్, పరిసరాల పరిశుభ్రత, ప్రతి ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమం, అతి ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లుల విషయమై ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. అందరితో కలవిడిగా ఉండే కార్యదర్శి మరల బాలాజీ నగర్ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహించే లా చూడాలని మండల అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు సూర్ణ పాక హనుమంతరావు, చీమల మల్లేష్, గ్రామ పెద్దలు మచ్చ రామారావు, ఊకే బుచ్చయ్య, అజయ్, అఖిల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పాయం సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం

- కాళ్ళు కోల్పోయిన తండ్రి, కొడుకుకి కృత్రిమ కాళ్లు ఏర్పాటు చేయాలని డాక్టర్ బాదావత్ రవి కి సూచించిన ఎమ్మెల్యే



**ఇల్లందు ప్రతినిధి జులై 20,( తరంగాలు):** ఇల్లందు మండలం బొజ్జయిగూడెం గ్రామపంచాయతీ కొల్లాపురం గ్రామానికి చెందిన పాయం సురేష్ కుటుంబం కొన్ని నెలల క్రితం జగదాంబ గుంపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తన భార్య, కుమార్తెను కోల్పోయి, తన ఒక కాలు కుమారుడికి రెండు కాళ్లు కోల్పోవడంతో ఆ కుటుంబన్ని పరామర్శించి ప్రమాదంలో మరణించిన పాయం సురేష్ భార్య,కుమార్తె చిత్ర పటానికి నివాళుల ర్పించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అనంతరం ఖర్చుల నిమిత్తం రూ,10,000 ఆర్థిక సహాయం అందించి నిత్యవసర సరుకులు భాధిత కుటుంబానికి అందజేశారు. తక్షణమే వారి ఇరువురికి కృత్రిమ కాళ్లు ఏర్పాటు చేయా లని డాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బొజ్జయి గూడెం ఉపసర్పంచ్ అరెం కిరణ్, ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,ఇల్లందు మండలం కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మండల రాంమహేష్, ఆముదాల ప్రసాద్,కాకటి భార్గవ్, స్థానిక నేతలు మూగల మల్లేష్, కుంజా బాలకృష్ణ, ఈసాల రాము,ధనసరి ఏర్రయ్య,గొగ్గెల రాంబాబు, మండల వెంకన్న, చీమల కుమారి,బొర్రా మమత తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట ప్రతినిధి, జులై 20,తరంగాలు** : మృతుని కుటుంబానికి అండగా ఉంటామని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సినపల్లి భాస్కర్ ఇటీవల మరణించగా తెలంగాణ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యతో కలిసి మృతుడు భాస్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ ని ా న ు బ , ్ ా తి తెలియజేశారు.హత్యకు గల కారణాలను తెలుసుకొని,వెంటనే దోషులను శిక్ష పడేలా చూస్తామన్నారు.మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్,మండల అధ్యక్షులు పోశాల వెంకన్న గౌడ్ ,మార్కెట్ చైర్మెన్ నరకుడు వెంకటయ్య,ఐనవోలు మార్కెట్ చైర్మెన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల యూత్ ప్రెసిడెంట్ పత్రీ భానుప్రసాద్, మండల యూత్ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం, సీనియర్ నాయకులు మన్నే బాబురావు,బిర్రు మహేందర్,విజయ్, దామెర ,వర్ధన్నపేట కౌన్సిలర్లు, మండల, గ్రామ, ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా రోటరీ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం

- రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ 38వ అధ్యక్షుడిగా సోమ వేణుగోపాల్
- నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన రోటరీ క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు,పలువురు ప్రముఖులు

**వరంగల్ ప్రతినిధి, జులై 20,తరంగాలు** :వరంగల్ హంటర్ రోడ్‌లోని పీఆర్ఆర్ వేడుకల మందిరంలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ 38వ అధ్యక్షుడిగా సోమ వేణుగోపాల్, కార్యదర్శిగా నాయిని అనిల్ కుమార్, కోశాధికారిగా జూలూరి కృష్ణమూర్తి ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ సంవత్సర కాలానికి నా వంతుగా పూర్తి సహకారం అందిస్తానని అన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో భాగంగా దాత నాయిని ఫౌండేషన్ చైర్మన్ నాయిని అనిల్ కుమార్ ఐదు కుట్టు మిషన్లు అందజేశారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలకు ఐదు సీలింగ్ ఫ్యాన్లు,ములుగు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రెండు బీరువాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాబోయే రోటరీ గవర్నర్ ఎం.హరిహర ప్రసాద్, డా.సీ.శరత్ బాబు హాజరై మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా సేవా కార్యక్రమాల్లో రోటరీ సంస్థ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. రోటరీ సభ్యులు తమ సంపాదనలో కొంత భాగాన్ని సమాజ సేవకు వెచ్చిస్తూ పేదలకు కుట్టు మిషన్లు, ప్రభుత్వ పాఠశాలలకు సైకిళ్లు, వాటర్ ప్లాంట్లు, అనాథాశ్రమాలకు మంచాలు, నిత్యావసర వస్తువులు అందిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలన కోసం నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమంలో రోటరీ కీలక పాత్ర పోషిస్తూ విశేష సేవలు అందిస్తోందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు ఏజీ పోరండ్ల రత్నాకర్ రావు, మాదూరి గణేష్, భేతి అశోక్ బాబు, తోట సంపత్, శ్రీకర్, వినయ్ ప్రసాద్, కోరే చంద్రమౌళి, పొన్న హరినాథ్, బండారు కుమారస్వామి, మొగిలి చంద్రతో పాటు హనుమకొండ, వరంగల్, నర్సంపేట, మహబూబాబాద్ రోటరీ క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

THARANGALU DAILY NEWS
మంగళవారం, 21 జూలై, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనలు

• జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, జులై 20,(తరంగాలు):** అఖిల భారత రైతు సభ జాతీయ కమిటీ పిలుపు మేరకు భారతీయ రైతుల ప్రయోజనాలు, దేశ సార్వభౌమాధికారాన్ని పరిరక్షించాలని కోరుతూ అమెరికా--భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (యఫ్ టి ఎ )కు వ్యతిరేకంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కునూర్ గ్రామంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాలు, దేశ ఆహార భద్రత, ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థలకు విఘాతం కలిగించే విధంగా ఉండే ఎలాంటి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలనైనా కేంద్ర ప్రభుత్వం పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘాలతో సంప్రదింపులు జరపకుండా రైతుల భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు తగ్గించడం వల్ల విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు దేశీయ మార్కెట్లోకి పెద్ద ఎత్తున ప్రవేశించే అవకాశం ఉందని, దీనివల్ల భారతీయ రైతులు గిట్టుబాటు ధరలు కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కనీస మద్దతు ధర (ఎం యస్ పి )కు చట్టబద్ధ హామీ ఇవ్వడంతో పాటు ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై 22న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రాపర్తి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు రాయపురం బిక్షపతి, ఏనుముల కనకయ్య, సుతారి రాజు, సారయ్య, హనుమాల ప్రవీణ్, సాగ యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

• సీఐటీయూ

**ఇలాంటి ప్రతినిధి జులై 20,( తరంగాలు) :** సోనమ్ వాంగ్ చుక్ అరెస్టు హేయమైన చర్య పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేం ద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని కోరుతూ, ఢిల్లీ లో శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ విద్యావేత్త పర్యావరణవేత్త సోనమ్ వాంగ్ చుక్ ను కేంద్ర ప్రభుత్వము అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని సీఐటీ యూ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ అన్నారు. ఇల్లందు లో సీఐటీయూ ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీకేజికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్ష ణమే రాజీనామా చేయాలని







కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నీట్ పేపర్ లీకేజీ కారణంగా నీట్ పరీక్షలు వ్రాసిన విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ ఢిల్లీ లో కాక్రోచ్ జనతా పార్టీ నేత అభిజిత్ దీప్కే, ఎస్ఎఫ్ఐ ఇతర ప్రజా సంఘాలు నిరసన నిరాహార దీక్షలు చేస్తున్నాయి. నేడు సీజేపీ నేడు పార్లమెంట్ మార్చ్ కు పిలుపునిచ్చింది. అనేక ప్రజా సంఘాలు మద్దతు నిచ్చాయి కానీ ఢిల్లీ పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం చిత్తుద్ధి నీ చూపక పోగా, శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేయకుండా అడ్డుకుంటుంది అన్నారు. సోనమ్ వాంగ్ చుక్ ను అరెస్టు చేసి ఆసుపత్రి లో నిర్భించినా ఆయన దీక్షను విరమించలేదు, పార్లమెంట్ లో విపక్ష ఎంపీలు నిరసనలు వ్యక్తం చేసినా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో కేంద్ర ప్రభుత్వం రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో కామ నాగ రాజు, మోహన్,సోను, వెంకటేశ్వర్లు,జీవన్,రాజు,ఈశ్వర్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసుల మెరుపు దాడులు

• తొర్రూర్ తరంగాలు.



తోర్రూరు సర్కిల్ పరిధిలో తొర్రూరు, దంతాలపల్లి . నరసింహులపేట. మండలాల పరిధిలో పలువురు అక్రమ వడ్డీ వ్యాపారులపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాడుల్లో ప్రామిసరీ నోట్లు, ఖాళీ చెక్కులు మరియు ఇతర సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. సంబందిత పత్రాల పరిశీలన అనంతరం వారి మీద చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. అక్రమ వడ్డీ వ్యాపారాలపై చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని, ప్రజలు చట్టవిరుద్ధ వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## కేసముద్రంలో ఉచిత పవర్ స్ప్రే పంపుల పంపిణీ






**ఘనంగా ?యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్ (వరంగల్) ఆధ్వర్యంలో పంపిణీ**

**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జులై. 20, తరంగాలు:**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (వరంగల్ రీజినల్ ఆఫీస్) ఆధ్వర్యంలో, యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ట్రస్ట్ సహకారంతో కార్పొరేట్ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ కింద కేసముద్రంలో 11 గ్రామాలలోని 300 మంది రైతులకు ఉచితంగా ఫెర్టిలైజర్ పవర్ స్ప్రే పంపుల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి, రైతుల శ్రమను తగ్గించే లక్ష్యంతో బ్యాంక్ చేపట్టిన ఈ కార్యక్రమం స్థానిక రైతుల్లో ఎంతో హర్షాన్ని నింపింది. ?రైతుల సంక్షేమానికి బ్యాంకుల సహకారం అభినందనీయం: ? ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్ కమిషన్ మెంబర్ శ్రీ జాటోత్ హుస్సేన్ నాయక్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూనియన్ బ్యాంక్ అందిస్తున్న సామాజిక సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. యూనియన్ బ్యాంక్‌తో కలిసి ప్రభుత్వం కూడా దేశానికి, గ్రామీణ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తుందని చెప్పారు. ?రైతుల పురోగతే యూనియన్ బ్యాంక్ లక్ష్యం:?వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీ జి. కమలాకర్ మాట్లాడుతూ.. రైతుల పురోగతి, వారి సంక్షేమం కోసం బ్యాంక్ నిరంతరం శ్రమిస్తోందని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ద్వారా చేపడుతున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన వివరించారు. గ్రామాల సర్పంచులు, ప్రభుత్వ అధికారులు యూనియన్ బ్యాంక్‌లో ఖాతాలు తెరిచి, బ్యాంక్ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు. ?కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథి శ్రీ జాటోత్ హుస్సేన్ నాయక్ గారిని రీజినల్ హెడ్ శ్రీ జి. కమలాకర్ సత్కరించగా.. అనంతరం శ్రీ కమలాకర్ గారిని శ్రీ హుస్సేన్ నాయక్ సన్మానించారు. ?ఈ కార్యక్రమంలో రీజినల్ ఆఫీస్ మరియు వివిధ బ్రాంచ్‌లకు చెందిన యూనియన్ బ్యాంక్ సిబ్బంది, వివిధ గ్రామాల ప్రతినిధులు మరియు 1000 మందికి పైగా రైతులు పాల్గొన్నారు. బ్యాంక్ చేసిన ఈ సామాజిక సేవ పట్ల లబ్ధిదారులు తీవ్ర ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాలు మొదటి పాఠశాలలు

•తొలి గురువులు అంగన్వాడీ టీచర్లు

•డాక్టర్ అనితా రెడ్డి



**హన్మకొండ ప్రతినిధి, జులై 20,తరంగాలు** :అంగన్వాడీ కేంద్రాలు మొదటి పాఠశాలలు,

తొలి గురువులు అంగన్వాడీ టీచర్లు అని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ మరియు కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండ లోని శాయంపేట అంగన్వాడీ కేంద్రం సందర్శించి పిల్లల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. పిల్లల కోసం బొమ్మలు, ఆట వస్తువులు అందజేశారు. వాటిని చూసి పిల్లలు ఎంతో సంబర పడ్డారు. పిల్లలు అంగన్వాడీ కేంద్రం లో ఏమి నేర్చుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. భోజనము ఎలా ఉంటుందో అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో సమయం గడపడం తో పాటు ఆటలు ఆడుతూ పిల్లలను సంతోష పెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చిన్న పిల్లల అభివృద్ధికి అంగన్.

# చైతన్య నగర్‌లో వైభవంగా మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం





**మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ మున్సిపల్ ప్రజాప్రతినిధులు**

**కేసముద్రం ,మహబూబాబాద్‌జిల్లా, ప్రతినిధి ,జులై. 20,తరంగాలు** :కేసముద్రంమున్సిపాలిటీలోని 16వ వార్డు పరిధిగల చైతన్య నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను సోమవారం వైభవంగా ప్రారంభించారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్‌పర్సన్ అల్లం రామ నాగేశ్వర్ రావు కలిసి రిబ్బన్ కట్ చేసి ప్లాంట్‌ను స్థానిక ప్రజలకు అంకితం చేశారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలకు అత్యంత తక్కువ ఖర్చుతో స్వచ్ఛమైన, నాణ్యమైన తాగునీటిని అందించేందుకు ఇటువంటి మినరల్ వాటర్ ప్లాంట్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ ప్లాంట్ అందుబాటులోకి రావడంతో చైతన్య నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజల తాగునీటి ఇబ్బందులు తొలగిపోతాయని, అందరికీ సురక్షితమైన నీరు అందుతుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు వల్లందాస్ ఉమా రవి, తరాల వీరేష్ యాదవ్, కనుకుల సుభద్ర రాంబాబు, బానోత్ విజయ బద్రు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయానికి పరిశ్రమల తోడ్పాటుతోనే
# రైతుల ఆదాయం పెరుగుతుంది





- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- ఖమ్మంలో మరిన్ని అగ్రో ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహం
- కొణిజెర్లను పారిశ్రామిక మండలంగా తీర్చిదిద్దుతాం
- గోద్రెజ్ సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** వ్యవసాయాన్ని పరిశ్రమలతో అనుసంధానం చేసి విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే రైతుల ఆదాయం స్థిరంగా పెరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం అంజనాపురంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిర్మించిన గోద్రెజ్ సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్‌పర్సన్ నాదిర్ బి. గోద్రెజ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ కటారియా, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, సిపి సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు.అనంతరం ఫ్యాక్టరీలోని ఉత్పత్తి విభాగాలు, ఆయిల్ పామ్ గెలల ప్రాసెసింగ్ యూనిట్లు, నాణ్యత నియంత్రణ వ్యవస్థను పరిశీలించి సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ...ఖమ్మం జిల్లా వ్యవసాయానికి చిరునామాగా నిలిచిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకప్పుడు హెవీ వాటర్ ప్లాంట్, థర్మల్ పవర్ స్టేషన్, నవభారత్ వంటి పరిశ్రమలు ఉండేవని, జిల్లా పునర్విభజన తర్వాత ప్రస్తుతం ఖమ్మం జిల్లా ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడుతోందన్నారు. పాలేరు జలాశయం, నాగార్జునసాగర్ ఎడమ కాలువ, వైరా రిజర్వాయర్ ఈ ప్రాంత రైతాంగానికి జీవనాధారమని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెరగాలంటే సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ వంటి అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటల సాగు వైపు మళ్లడం అవసరమన్నారు. ఈ అంశాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సమగ్రంగా వివరించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు నాలుగు సంవత్సరాల కాలంలో ఎకరాకు సుమారు రూ. 52 వేల వరకు ప్రోత్సాహకాన్ని అందిస్తోందని తెలిపారు. సూపర్ ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఆయిల్ పామ్ సాగు నిలకడైన దిగుబడిని అందిస్తుందని చెప్పారు. దేశంలో వంటనూనెల అవసరం ఎక్కువగా ఉన్నదని, దేశీయ ఉత్పత్తి 12 మిలియన్ టన్నులకు మాత్రమే పరిమితమైందన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 3 మిలియన్ టన్నుల వంటనూనె దిగుమతుల కోసం రూ.1.5 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం వెచ్చించాల్సి వస్తోందని తెలిపారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అత్యంత అవసరమని స్పష్టం చేశారు.

1991-92లో అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సుమారు 15 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, దేశ అవసరాలకు అనుగుణంగా దానిని 70 లక్షల ఎకరాలకు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. 2023లో టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.12 వేలుగా ఉండగా ప్రస్తుతం సుమారు రూ.23 వేలకు చేరడం రైతులకు ప్రయోజనకరంగా మారిందన్నారు. వంట నూనెతో పాటు సౌందర్య సాధనాల పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలను కూడా ఆయిల్ పామ్ ద్వారా అందించవచ్చని తెలిపారు.

ఖమ్మం జిల్లాలో ఈ సమీకృత పరిశ్రమ ఏర్పాటవడం రైతులకు,యువతకు వరంగా నిలుస్తుందని పేర్కొంటూ,ఈ పరిశ్రమ ఏర్పాటుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతరం కృషి చేశారని ప్రత్యేకంగా అభినందించారు. గోద్రెజ్ యాజమాన్యం, స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అధికారులు అందరికీ అభినందనలు తెలిపారు.

ఈ పరిశ్రమకు అవసరమైన రహదారి మౌళిక సదుపాయాలను టీజీఐఐసీ ద్వారా త్వరలోనే కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లాలో మరిన్ని వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పడి రైతులు పండించే పంటలకు స్థానికంగానే విలువ ఆధారిత ఉత్పత్తులు తయారయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. దీని వల్ల రైతుల ఆదాయం పెరగడంతో పాటు స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ సమీకృత ప్రాజెక్టులో సీడ్ గార్డెన్, మిల్లింగ్ యూనిట్, రిఫైనరీ వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు కావడం విశేషమన్నారు. భవిష్యత్తులో ఆయిల్ పామ్ విత్తనాల కోసం ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదన్నారు. 113 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ సమీకృత పరిశ్రమ గంటకు 60 నుంచి 120 టన్నుల గెలలను ప్రాసెస్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. గోద్రెజ్ సంస్థ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, మిర్చి, పత్తి, వరి ఆధారిత పరిశ్రమలను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని సంస్థను కోరారు.

రైతులు వాణిజ్య పంటలు, విలువ ఆధారిత వ్యవసాయంపై దృష్టి సారించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర స్థూల ఆర్థికోత్పత్తి సుమారు రూ.17 లక్షల కోట్లు ఉండగా, వ్యవసాయ రంగం వాటా కేవలం 15 శాతం మాత్రమే ఉండటం రైతుల ఆర్థిక పరిస్థితిని సూచిస్తోందన్నారు. రైతుల ఆదాయం పెరగాలంటే వాణిజ్య పంటలు, విలువ ఆధారిత పరిశ్రమలే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు.ఇటీవల తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్ల పెట్టుబడి సాయం జమ చేశామని తెలిపారు. నాగార్జునసాగర్, కృష్ణా జలాలు, సీతారామ ఎత్తిపోతల పథకం, పాలేరు లింక్, ఎన్కూరు--రాజీవ్ లింక్ కాలువల ద్వారా లభించే నీటిని వినియోగించుకొని ఖమ్మం జిల్లాలో ఉద్యాన పంటల సాగును మరింత విస్తరించాలని సూచించారు.కొణిజెర్ల మండలం భవిష్యత్తులో రాష్ట్రం లోనే ప్రముఖ పారిశ్రామిక మండలంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఏర్పాటు చేస్తున్న సీడ్ గార్డెన్ ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ విత్తనాలు అందించే స్థాయికి ఈ కేంద్రం ఎదగాలని అన్నారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలపై ప్రతి గ్రామంలో రైతులతో చర్చలు నిర్వహించి అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ...గత మూడు దశాబ్దాలుగా గోద్రెజ్ సంస్థ ఆయిల్ పామ్ గెలల కొనుగోలు లో రైతులకు భాగస్వామిగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో ఆయిల్ పామ్ ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేసే అవకాశాలు మరింత విస్తరించాయని, దేశంలోనే ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒకప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాకే పరిమితమైన ఆయిల్ పామ్ సాగు, నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, రానున్న 2 నుంచి 3 సంవత్సరాల్లో దానిని 10 లక్షల ఎకరాలకు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.

దేశం వంటనూనెల్లో స్వయం సమృద్ధి సాధించాలంటే సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అవసరమని చెప్పారు. ప్రస్తుతం దేశంలోని ఆయిల్ పామ్ సాగులో దాదాపు 90 శాతం తెలుగు రాష్ట్రాల నుంచే జరుగుతోందన్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు మూడు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు పనిచేస్తుండగా, గోద్రెజ్ ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమ నాలుగో ఫ్యాక్టరీ అని తెలిపారు. దేశంలో ఇప్పటి వరకు ఆయిల్ పామ్‌కు ప్రత్యేక సీడ్ గార్డెన్ లేకపోవడం గమనార్హమని, గోద్రెజ్ సంస్థ మలేషియా భాగస్వామ్యంతో ఖమ్మంలో దేశంలోనే తొలి ఆధునిక సీడ్ గార్డెన్‌ను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. సీడ్ గార్డెన్‌తో పాటు పరిశోధన కేంద్రం, రైతులకు అవగాహన కల్పించే ప్రదర్శన విభాగాలు, శిక్షణా కార్యక్రమాలు, నాణ్యమైన నర్సరీల ఏర్పాటు వంటి కార్యక్రమాలకు కూడా నేటి నుంచే శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఈ సమీకృత ఆయిల్ పామ్ కేంద్రం రైతులకు అన్ని విధాలా ఉపయోగపడు తుందని మంత్రి పేర్కొన్నారు. రైతుల సందేహాల నివృత్తి, శాస్త్రీయ సాగుపై మార్గదర్శకాలు,నాణ్యమైన మొక్కలు,వ్యవసాయ పరికరాలు,ఎరువులు,పురుగు మందులు, అవసరమైన సాంకేతిక సేవలు ఒకే కేంద్రంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే ఎకరాకు 15 నుంచి 16 టన్నుల వరకు ఆయిల్ పామ్ గెలల దిగుబడి సాధించవచ్చని చెప్పారు. రాష్ట్రంలో త్వరలోనే మరో ఆరు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో పంటల వైవిధ్యీకరణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల దక్షిణ భారతదేశంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని,ఇలాంటి పరిస్థితుల్లో ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందించే ఉత్తమ ప్రత్యామ్నాయమని వివరించారు. ఆయిల్ పామ్ రైతులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నారని, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న అనేక మంది రైతుల కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడి, వారిపిల్లలు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే స్థాయికి ఎదిగారని అన్నారు. ఇతర ఏ పంటతోనూ పోల్చలేనంత ఆదాయం ఆయిల్ పామ్ ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. తాను కూడా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతునేనని గుర్తు చేశారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వ విధానమని తెలిపారు. ఏ జిల్లాలోనైనా 10 వేల ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగు ఉంటే అక్కడే ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరను పెంచాలని, అలాగే దిగుమతులపై సుంకాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోందన్నారు.ఆయిల్ పామ్ తోటల్లో కంది, పత్తి, పప్పు ధాన్యాలు వంటి అంతర పంటలను విజయవంతంగా సాగు చేయవచ్చని చెప్పారు.తద్వారా రైతులకు ప్రారంభ సంవత్సరాల్లోనే అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు. ఖమ్మం జిల్లా దేశానికే స్ఫూర్తిగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి పరిశ్రమల ఏర్పాటు ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం, యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. గోద్రెజ్ సంస్థ మరో పరిశ్రమను కూడా ఖమ్మంలో ఏర్పాటు చేయాలనుకుంటే అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు వ్యవసాయ ఆధారిత పరిశ్రమల అభివృద్ధే తెలంగాణ రైతుల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తుందని, ఖమ్మం జిల్లా దేశంలోనే ఆయిల్ పామ్ రంగానికి ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్--2047 విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేసిందని తెలిపారు. ఆ విజన్‌కు అనుగుణంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ రూపొందించామని,ప్రస్తుతం సుమారు 40 బిలియన్ డాలర్లుగా ఉన్న వ్యవసాయ రంగ ఆర్థిక విలువను 2047 నాటికి 400 బిలియన్ డాలర్లకు పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 3.36 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, గత మూడు సంవత్సరాల్లోనే 2 లక్షల ఎకరాల కొత్త విస్తీర్ణం ఆయిల్ పామ్ సాగులోకి రావడం దేశంలోనే అత్యధికమని తెలిపారు. గోద్రెజ్ సంస్థకు ఖమ్మం జిల్లాలో 113ఎకరాల భూమిని కేటాయించి, అవసరమైన అన్ని అనుమతులను వేగవంతంగా మంజూరు చేయడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో దేశంలోనే తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడం సాధ్యమైందన్నారు. గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్మన్ నాదిర్ బి.గోద్రెజ్ మాట్లాడుతూ...ఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశం వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడం జాతీయ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో తెలంగాణ ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.ఆయిల్ పామ్ సాగు విస్తరణలో మహిళలు మరింత చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రైతు కుటుంబాల్లో మహిళల భాగస్వామ్యం పెరిగితే ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం మరింత పెరిగి, దేశం వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించే లక్ష్యం వేగంగా నెరవేరుతుందని పేర్కొన్నారు.గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ కటారియా మాట్లాడుతూ...గత మూడు దశాబ్దాలుగా గోద్రెజ్ సంస్థ దేశ వ్యాప్తంగా ఆయిల్ పామ్ రంగంలో పని చేస్తోందన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వేల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ, దేశంలోని ప్రముఖ ఆయిల్ పామ్ సంస్థల్లో ఒకటిగా గోద్రెజ్ ఎదిగిందని తెలిపారు. భారత్ ఇప్పటికీ వంటనూనెల అవసరాల కోసం విదేశీ దిగుమతులపై ఆధారపడుతోందని, దేశీయ ఉత్పత్తిని పెంచేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ దిశగా తెలంగాణ రాష్ట్రం దేశంలోనే వేగంగా ఎదుగుతున్న రాష్ట్రంగా నిలిచిందని కొనియాడారు.తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఖమ్మం జిల్లాలో తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇదే ప్రాంగణంలో త్వరలోనే ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సమీకృత ప్రాజెక్టు ద్వారా 700 మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు.నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కల ఉత్పత్తి కోసం ఖమ్మంలోనే సీడ్ గార్డెన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు మెరుగైన నాణ్యత గల నాట్లను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఆయిల్ పామ్ సాగు మరింత విస్తరించేందుకు సంస్థ కృషి చేస్తుందని చెప్పారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ... అంజనాపురంలో సమీకృత ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నాయకత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. గత 30 సంవత్సరా లుగా ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని రైతులు కోరుకుంటూ వచ్చారని తెలిపారు.నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ప్రారంభమై, నేడు పూర్తై ప్రారంభోత్సవం జరగడం ఈ ప్రాంత ప్రజల కల సాకారమైన రోజుగా అభివర్ణించారు. గోద్రెజ్ సంస్థ ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఫ్యాక్టరీలో ఉద్యోగాల భర్తీలో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ ప్రాంత యువత ప్రతిభావంతులు, నైపుణ్యం కలిగిన వారని, వారికి ఎక్కువగా ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, సుడా చైర్‌పర్సన్ దుర్గా ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,సర్పంచ్ లు, గోద్రెజ్ సంస్థ ప్రతినిధులు,ప్రజాప్రతినిధులు,అధికారులు, ఆయిల్ పామ్ రైతులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
మంగళవారం, 21 జూలై, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి.అమీర్
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలో నిరసన




**తొర్రూర్ తరంగాలు...**
నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి ఐతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి. అమీర్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో వారు నిరసన వ్యక్తం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ వల్ల దాదాపు 21 మంది విద్యార్థులు ఆత్మహత్య లు చేసుకున్నారని కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.. 2014 నుండి 2026 వరకు 142 పరీక్ష పేపర్లు లీక్ అయ్యాయని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు సరిగ్గా పరీక్షలు నిర్వహించడం చేతకాని కేంద్ర ప్రభుత్వం, విద్యార్థులను అనచి వేస్తుందని అన్నారు. నీట్ పరీక్ష పేపర్ నిర్వహించే ఎన్ టి ఏ సంస్థ ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేసారు.. అలాగే నేడు ఢిల్లీలో జరిగిన చలో పార్లమెంటులో విద్యార్థులపై దాడి చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.. తక్షణమే కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్,ప్రభు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలి

- నేడు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహిళా కాంగ్రెస్ నేతల ధర్నా కార్యక్రమం
- ఢిల్లీకి బయలుదేరిన వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ నేతలు



వరంగల్ ప్రతినిధి, జులై 20,తరంగాలు : మహిళలకు శాసనసభలు, పార్లమెంట్‌లో 33 శాతం రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ధర్నా నిర్వహించనున్నారు.సోమవారం మహిళా కాంగ్రెస్ నేషనల్ అధ్యక్షురాలు అలకమాంబ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి బయలుదేరారు.

ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం లభించినప్పటికీ అమలులో జాప్యం చేయడం సరికాదన్నారు. దేశవ్యాప్తంగా మహిళలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు రిజర్వేషన్‌ను తక్షణమే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.మహిళల రాజకీయ సాధికారతే దేశ అభివృద్ధికి బాటలు వేస్తుందని పేర్కొన్న నేతలు, మహిళలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మహిళా రిజర్వేషన్ అమలయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.



# సూరారం నూతన సీఐ బాలరాజును సన్మానించిన బీజేపీ నేతలు




**కుత్బుల్లాపూర్ జులై 20 ( తరంగాలు )**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కె బాలరాజు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించిన స్థానిక బీజేపీ నాయకులు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిషన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్ , మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పులి బలరాం , శ్రీరాములు , మాధవులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాలరాజు గతంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహించిన సమయంలో, ముఖ్యంగా కరోనా మహమ్మారి క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచి శాంతి భద్రతలను సమర్థవంతంగా పరిరక్షించారని కొనియాడారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, నిష్పాక్షికంగా పరిష్కరించే అధికారిగా మంచి గుర్తింపు పొందారని పేర్కొన్నారు.మళ్లీ సూరారం పోలీస్ స్టేషన్ సీఐగా బాధ్యతలు చేపట్టడం స్థానిక ప్రజలకు ఆనందదాయకమని తెలిపారు. ఆయన నాయకత్వంలో సూరారం పరిధిలో శాంతి భద్రతలు మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజలకు సత్వర న్యాయం, మెరుగైన పోలీసు సేవలు అందుతాయనే పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఐ బాలరాజు కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు ఇదే సేవాభావంతో న్యాయం చేయాలని ఆకాంక్షించారు.

# కోమాండ్ల మల్లారెడ్డి చిత్రపటానికి ఈగ మల్లేశం నివాళి





**వర్ధన్నపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డికి పరామర్శ**

కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పిన కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

వర్ధన్నపేట ప్రతినిధి, జులై 20,తరంగాలు : వర్ధన్నపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డిని కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పరామర్శించారు.
ఇటీవల ఆయన కుటుంబంలో చోటుచేసుకున్న విషాద ఘటన నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా దివంగత కోమాండ్ల మల్లారెడ్డి చిత్రపటానికి ఈగ మల్లేశం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం ఎలేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిలివేరు కుమార్ స్వామి, కోమాండ్ల వెంకట్ రెడ్డి, కరిమిళ్ళ వెంకటేశ్వర్ రావు కోమాండ్ల సాయి రెడ్డి, పెద్దూరి రాజకుమార్, కుడికందుల సంపత్, బక్కతట్ల రాజు, పూజారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ వినాయక ప్రమాణ స్వీకార మహోత్సవం



**తొర్రూర్ తరంగాలు...**
లయన్స్ క్లబ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ 4వ ప్రమాణస్వీకార మహోత్సవం మాజీ అధ్యక్షుడు లయన్ తల్లాడి హిరదర్ అధ్యక్షన ఘనంగా జరిగింది. నూతన అధ్యక్షుడు గా లయన్ వనం మోహన్, ప్రధాన కార్యదర్శి లయన్ పారిపల్లి శ్రావణ్ కుమార్, కోశాధికారి గా దొడ్డ లింగయ్య లను ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని వినాయక క్లబ్ సేవలు చాలా అద్భుతంగా నిర్వహిస్తున్నారు అని, క్లబ్ ని ఫ్యామిలీ క్లబ్ చేసి మహిళలు కూడా సేవ కార్యక్రమంలో పాల్గొనడం గర్వించదగ్గ విషయం అని అన్నారు.వినాయక క్లబ్ మరెన్నో సేవ కార్యక్రమలు నిర్వహించి జిల్లా స్థాయిలో అవార్డు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి ఉప జిల్లా గవర్నర్ లయన్ హరికిషన్ రెడ్డి, మాజీ గవర్నర్లు లయన్ డా. రాజేందర్ రెడ్డి,లయన్ తమ్మెర లక్ష్మీ నరసింహరావు, క్యాబినెట్ సెక్రటరీ లయన్ పాము శ్రీనివాస్, జిల్లా జి.ఎస్.టి కోర్డినేటర్ లయన్ వెంకట్ రెడ్డి, జిల్లా జి ఈ టి కోర్డినేటర్ లయన్ శారదా, ఏరియా లీడర్ లయన్ రేవూరి వెంకన్న, రిజియన్ చైర్మన్ లయన్ డా.నాగవాని,జోన్ చైర్మన్ ఈ. శ్రీనివాస్, లయన్ డా. కిరణ్ కుమార్,లయన్ విశ్వేశ్వర్ రావు, లయన్ వీరభద్రరావు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. మరియు చార్టెడ్ ప్రెసిడెంట్ లయన్ సోమశేఖర్, ఫస్ట్ ప్రెసిడెంట్ లయన్ యాదగిరి, ఉపాధ్యక్షులు లయన్ బుదారపు శ్రీనివాస, లయన్ రాగి శ్రీనివాస చారీ, లయన్ బుధరపు పద్మ, జాయింట్ సెక్రటరీ లయన్ సులోచన, సహాయ కోశాధికారి లయన్ పద్మం అనురాధ,క్లబ్ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ పుప్పాల రవీందర్, కొండ్ల ఉమేష్, బీజ్జల సోమయ్య,ఏ. మురళి, ఏ.వెంకట మల్లయ్య క్లబ్ చైర్ పర్సన్స్ లయన్ చిట్యాల శంకర్, రేవూరి శ్రీనివాస, శ్రీధర్, ధనలక్ష్మి, ఆడెపు స్వామి, హరిప్రసాద్, బైరి సతీష్, రామచంద్రయ్య,రాణి క్లబ్ సభ్యులు, వివిధ లయన్స్ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



THARANGALU DAILY NEWS
మంగళవారం, 21 జూలై, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# రైలు ప్రమాద బాధితుడికి 108 సిబ్బంది సత్వర సేవలు

•ప్రథమ చికిత్స అనంతరం ఎంజీఎం ఆస్పత్రికి తరలింపు.
•ఈఎన్ టీ నాగరాజు, పైలట్ సాంబయ్య సేవలకు ప్రయాణికుల ప్రశంసలు.



**వరంగల్,జులై 20, తరంగాలు ప్రతినిధి :** వరంగల్ రైల్వే స్టేషన్‌లో సోమవారం జరిగిన ప్రమాదంలో గాయపడిన ఓ ప్రయాణికుడికి 108 అత్యవసర వైద్య సిబ్బంది సకాలంలో స్పందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. బీహార్ రాష్ట్రం, చంపరన్ జిల్లా, రతన్మాలా మండలం, కొధ్వ గ్రామానికి చెందిన టకేశ్వర్ కుమార్ (తండ్రి: ధ్వరిక్ మెహత) హైదరాబాద్ వైపు రైలులో ప్రయాణిస్తున్నాడు. వరంగల్ రైల్వే స్టేషన్‌లో రైలు ఆగిన సమయంలో నీటి సీసా తీసుకురావడానికి ప్లాట్‌ఫామ్‌పై దిగిన టకేశ్వర్ కుమార్, తిరిగి రైలు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి ప్లాట్‌ఫామ్‌కు, రైలుకు మధ్య చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డాడు. ఘటనను గమనించిన తోటి ప్రయాణికులు వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే 108 ఈఎన్ టీ నాగరాజు, పైలట్ సాంబయ్య ఘటనాస్థలికి చేరుకుని బాధితుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.అత్యంత వేగంగా స్పందించి వృత్తి ధర్మాన్ని చాటుకున్న 108 సిబ్బంది సేవలను తోటి ప్రయాణికులు అభినందిస్తూ, వారి అప్రమత్తత వల్ల బాధితుడికి సకాలంలో వైద్యం అందిందని ప్రశంసించారు.

## సర్ కేంద్రాల పరిశీలించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు



వరంగల్ ప్రతినిధి, జులై 20,తరంగాలు : వరంగల్ తూర్పు నియోజకవర్గ గిర్మాజీపేట ప్రాంతంలో కొనసాగుతున్న సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన కేంద్రాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో జరుగుతున్న ఓటరు నమోదు, సవరణల ప్రక్రియను సమగ్రంగా పరిశీలించి అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా సరిదిద్దే సర్ ప్రక్రియ ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని పేర్కొన్నారు. ఖచ్చితమైన ఓటరు జాబితా లేకుండా పారదర్శక ఎన్నికలు సాధ్యం కాదని, అందువల్ల ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ఓటరు జాబితాలో పొరపాట్లు లేకుండా అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు చైతన్యంతో ముందుకు రావాలని, అభివృద్ధి దిశగా పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి డివిజన్ సమగ్ర అభివృద్ధి కోసం ప్రజల ఓటు కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బిజెపి కార్యకర్తలు, ఎన్నికల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బౌలర్ల ప్రవర్తనపై కెప్టెన్ గిల్ అసంతృప్తి

ఇంగ్లాండ్‌తో జరిగిన త్రీ-మ్యాచుల వన్డే సిరీస్ లో 1-2 తేడాతో ఓటమిపాలైన తర్వాత ఇండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తమ టీమ్ బౌలర్ల ఫిట్‌నెస్ లెవెల్స్ పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆదివారం లార్డ్స్ వేదికగా జరిగిన క్రూషియల్ థర్డ్ వన్డేలో ఇండియా 27 రన్స్ తేడాతో ఓడిపోయి సిరీస్ ను చేజార్చుకుంది. ప్రతీ రెండు, మూడు మ్యాచ్ ల తర్వాత బౌలర్లు ఇంజ్యూరీ బ్రేక్‌డౌన్ కావడంపై గిల్ ప్రశ్నించాడు. నెక్స్ట్ ఇయర్ సౌతాఫ్రికాలో జరగబోయే మోస్ట్ ఇంపార్టెంట్ వన్డే వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నమెంట్ కు ముందు ప్లేయర్లు తమ ఫిట్‌నెస్ ను సీరియస్ గా తీసుకుంటున్నారా లేదా అని సందేహం వ్యక్తం చేశాడు. సిరీస్ స్టార్ట్ అవ్వడానికి ముందే స్టార్ పేస్ ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, నితీష్ రెడ్డి గాయాల వల్ల కంప్లీట్ గా దూరమయ్యారని గుర్తుచేశాడు. గాయాల సమస్య ఇక్కడితో ఆగలేదు. యంగ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హర్షిత్ రాణా టీ20 సిరీస్ లో హ్యామ్‌స్ట్రింగ్ టియర్ కి గురై వన్డే సిరీస్ నుంచి తప్పుకున్నాడు. సెకండ్ వన్డే లో వాషింగ్టన్ సుందర్ హ్యామ్‌స్ట్రింగ్ ప్రాబ్లెమ్ తో బాధపడగా, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంపాక్ట్ ఇంజ్యూరీకి గురై డిసైడర్ థర్డ్ మ్యాచ్ కు దూరమయ్యాడు. “ఇవి ఖచ్చితంగా ఆలోచించాల్సిన బిగ్ ఇష్యూస్” అని గిల్ ఓపెన్ గా ఒప్పుకున్నాడు. “మేము అనౌన్స్ చేసిన ఫస్ట్ స్క్వాడ్ లో నుంచి దాదాపు ఫైవ్ మెంబర్స్ ఈ లాస్ట్ మ్యాచ్ లో ఆడలేదు. ఒక ప్లేయర్ గాయపడితే డిఫరెంట్ కాంబినేషన్ ట్రై చేయొచ్చు, కానీ ప్రతీ మ్యాచ్ తర్వాత ఒక ప్లేయర్ మిస్ అవుతుంటే మేము కీ ట్రిక్స్ ను మిస్ అవుతున్నట్లే” అని కెప్టెన్ క్లియర్ గా చెప్పాడు.వచ్చే ఏడు సౌతాఫ్రికాలో జరిగే వన్డే వరల్డ్ కప్ లో ఇండియా ఫైనల్ వరకు వెళ్తే వరుసగా 11 మ్యాచ్ లు ఆడాల్సి ఉంటుంది. ఒక చిన్న సిరీస్ లోనే టూ లేదా త్రీ మ్యాచ్ లు కంప్లీట్ చేయలేకపోతున్న ప్లేయర్లు, అక్కడ 11 మ్యాచ్ లు ఎలా ఆడతారని గిల్ ఆందోళన చెందాడు. “వరల్డ్ కప్ దృష్టిలో ఉంచుకుంటే మేము కంటిన్యూస్ గా 11 మ్యాచ్ లు ఆడాలి. కానీ ఇక్కడ మన ప్లేయర్లు కనీసం 2-3 మ్యాచ్ ల సిరీస్ ను కూడా ప్రాపర్ గా ఫినిష్ చేయలేకపోతున్నారు. ప్లేయర్లు కంటిన్యూస్ గా మ్యాచ్ లు ఆడలేకపోవడం చాలా పెద్ద మైనస్” అని గిల్ వ్యాఖ్యానించాడు. ఎవరి పేరు ఎత్తనప్పటికీ, మ్యాచ్ జరగబోయే రోజు ఉదయాన్నే కొందరు ప్లేయర్లు అన్‌ఫిట్ అని రిపోర్ట్ చేయడంపై గిల్ తీవ్రంగా కలవరపడ్డాడు. “ప్లేయర్లు ఒకట్రెండు మ్యాచ్ లు ఆడతారు. మ్యాచ్ ఉన్న రోజు మార్నింగ్ వచ్చి నిగిల్ ఉందంటే, మేము కంప్లీట్ డిఫరెంట్ కాంబినేషన్ తో వెళ్లాల్సి వస్తుంది. ఒక ప్లేయర్ 80 పర్సెంట్ మాత్రమే ఫిట్ గా ఉన్నప్పుడు, ఫైవ్ బౌలర్ల ఆప్షన్ తో వెళ్లడం చాలా రిస్క్ విత్ డిఫికల్ట్. ఒక గ్రూప్ గా మన టీమ్ ఫిట్‌నెస్ లెవెల్స్ ను ఖచ్చితంగా ఇంకా మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని నేను బలంగా నమ్ముతున్నా” అని కెప్టెన్ స్పష్టం చేశాడు.

# విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు

**30 ఫ్యాన్లు,20 ట్యూబ్ లైట్లు, 10 డస్ట్‌బిన్లు అందజేత**

**వర్ధన్నపేట ప్రతినిధి, జూలై 20,తరంగాలు :** వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు విద్యార్థులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మడికొండలోని సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు 30 ఫ్యాన్లు, 20 ట్యూబ్ లైట్లు, 10డస్ట్‌బిన్లను అందజేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ సామగ్రిని పాఠశాల యాజమాన్యానికి అందించారు. ఇటీవల ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యేకు పలు సమస్యలను తెలియజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మూడు రోజులలోనే ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “చదువుతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుంది. పేద విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందించాలనేదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా కృషి చేస్తున్నాం” అని తెలిపారు.విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సౌకర్యాలు కూడా కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఏ సమస్య ఉన్న నేరుగా నాకు ఫోన్ చేయండి అని విద్యార్థులకు ఎమ్మెల్యే తన నెంబరు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



# మహేష్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు





•కుటుంబానికి అండగా ఉంటామని భరోసా
•దోషుల అరాచకాలను అడ్డుకట్టు వేస్తానని హామీ
•కఠినమైన శిక్ష పడేలా చూస్తా- ఎమ్మెల్యే నాగరాజు
•అడప మహేష్ పాడె మోసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్

**వరంగల్ ప్రతినిధి, జులై 20,తరంగాలు** : అడప మహేష్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అన్నారు.వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,సోషల్ మీడియా ఇంఛార్జ్ అడప మహేష్ పెట్రోల్ దాడిలో మృతి చెందగా సోమవారం తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ,వరంగల్,హన్మకొండ డీసీసీ ప్రెసిడెంట్స్ మహమ్మద్ ఆయుబ్,ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.మహేష్ మృతదేహంపై పార్టీ జెండా కప్పి,వర్షానికి సైతం లెక్క చేయకుండా తడుస్తూ అంతమయాత్రలో ఎమ్మెల్యే నాగరాజు పాల్గొని పాడె మోశారు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందన్నారు.దోషుల అరాచకాలను అడ్డుకట్టు వేస్తానని హామీ ఇచ్చారు.కఠినమైన శిక్ష పడేలా చూస్తానన్నారు.మహేష్ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.మరణవార్త తెలిసినప్పుడు నుంచి ఎమ్మెల్యే నాగరాజు అన్నీ దగ్గరుండి కుటుంబ సభ్యలకు అండగా నిలిచారు.మంచి కార్యకర్తను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.మహేష్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ కంటతడి పెట్టారు.ఆయన జ్ఞాపకాలు సజీవంగా ఉంటాయని అన్నారు.అధిష్టానం ఇచ్చే సహాయం కాకుండా తన వంతుగా కూడా మహేష్ కుటుంబాన్ని ఎల్లవేళల కాపాడుకుంటామన్నారు.మహేష్ కుటుంభ సభ్యులు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ,డివిజన్,మండల,గ్రామ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

